తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
13 డిసెంబర్ 2025
పేజీలు : 8




# ఢిల్లీ లో ఏఐసీసీ ఆఫీసు ముట్టడి లో పాల్గొన్న బీసీ జేఏసీ

## రాష్ట్ర కన్వీనర్ తాళ్ళపల్లి మనోజ్ గౌడ్

సుల్తానాబాద్,డిసెంబర్ 12(జనంసాక్షి) : జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణయ్య ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో ఏఐసీసీ, కార్యాలయ ముట్టడి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాళ్లపల్లి మనోజ్ గౌడ్ మాట్లాడుతూ తక్షణమే సర్పంచ్ ఎలక్షన్స్ రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ తన హామీని నిలబెట్టుకోలేక తెలంగాణ ప్రజల్ని వంచిస్తున్నారని, ఓటు చోరీ అయిందని బిజెపి పార్టీని నిందిస్తూ సీటు చోరీ తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిజెపి కాంగ్రెస్ ప్రజలను మోసం చేయడం లో, గత 50 ఏళ్లలో బీసీలకు ఏ రోజు న్యాయం చేయలేదని ఇప్పటికైనా రాహుల్ గాంధీ స్పందించి తెలంగాణలో సీటు చోరీని ఆపాలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఏఐసిసి కార్యాలయ ముట్టడి కార్యక్రమం తెలుసుకున్న కాంగ్రెస్ అధిష్టానం బీసీ సంఘాల నాయకులను కట్టడి చేయనికి రెండు మూడు వందల పైచిలుకు బలగాలను పెట్టి ప్రజల హక్కులను కాపాడే ఉద్యమ నాయకులను ఢిల్లీలో నిలువరించడం అరెస్టు చేయడం నాయకులను భయభ్రాంతులకు గురి చేయడం వారి చేతగానితనానికి నిదర్శనమాన్నారు. ఈ అరెస్టులతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరని బీసీ ఉద్యమ తొలి అమరుడు ఈశ్వర చారి,42 శాతం రిజర్వేషన్ సాధించుకునే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ర్యాగ అరుణ్ బాబు, బీసీ జేఏసీ కన్వీనర్ తాళ్ళపల్లి మనోజ్ గౌడ్, ఆది మల్లేశం పటేల్, తాడూరి శ్రీమన్నారాయణ, కోమటిపల్లి రాజేందర్, నర్సింగోజు శ్రీనివాస్, అనంతయ్య, బాణ్లా అజయ్ అనురాధ , పద్మ, ప్రభు గౌడ్, లక్కీ యాదవ్, మహేందర్, స్వరూప, 200 మంది బిసిసంఘం నాయకులు అందర్నీ అరెస్టు చేసి స్థానిక అక్బర్ రోడ్డు పోలీస్ స్టేషన్ కి తరలించారు.

## నర్సక్క పేట గ్రామాన్ని మోడల్ గ్రామపంచాయతీగా

# తీర్చిదిద్దడమే లక్ష్యం

**అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, ఉపాధి అవకాశాల కోసం నిరంతరం కృషి చేస్తా..**

**సర్పంచ్ అభ్యర్థిని బొల్ల రజిత రామచంద్రారెడ్డి..**



**కరీంనగర్, డిసెంబర్ 12 (జనంసాక్షి) :** ఇల్లంతకుంట మండలం నర్సక్కపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా, మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని ఆ గ్రామ సర్పంచి అభ్యర్థిని బొల్ల రజిత రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం ముగిసిన నేపథ్యంలో నర్సక్క పేట గ్రామంలో బోల్ల రజిత రామచంద్ర రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గ్రామాభివృద్ధి లక్ష్యంతో, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పోటీలో నిలిచిన తనను ఆశీర్వదించి, బ్యాట్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని బోల్ల రజిత రామచంద్రారెడ్డి కోరారు. పట్టభద్రురాలైన తనకు గ్రామ సమస్యలపై అవగాహన ఉందని, గ్రామ అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం శాయా శక్తుల కృషి చేస్తానని రజిత తెలిపారు. సర్పంచిగా తనకు అవకాశం కల్పిస్తే గ్రామంలో ప్రధానంగా మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ప్రణాళికతో ముందు కొనసాగుతానని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవడానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. మండలంలోనే నర్సక్క పేట గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేస్తానని బోల్ల రజిత రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజలు సహకరించి ,ఈసారి తనకు సర్పంచిగా పనిచేసే అవకాశం ఇవ్వాలని, 14వ తేదీ ఆదివారం రోజున జరిగే పంచాయతీ ఎన్నికల్లో బ్యాట్ గుర్తు (క్రమ సంఖ్య 3) కు ఓటు వేసి గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి బోల్ల రజిత రామచంద్రారెడ్డి ఈ సందర్భంగా గ్రామ ఓటర్లను కోరారు.

# గోదావరిఖనిలో కూరగాయల మార్కెట్ పై అవగాహన సదస్సు..



**గోదావరిఖని, జనంసాక్షి:** శుక్రవారం రోజున (12-12-2025) ముఖ్య అతిథులుగా గౌరవనీయులైన శ్రీమతి లిశ్రీ మంజుల శ్రీనివాస్ రెడ్డి గారులి రిబ్బన్ కటింగ్ తో పాఠశాల ఆవరణలో ప్రీ- ప్రైమరీ చిల్డ్రన్ కుకూరగాయల మార్కెట్‌లి పై అవగాహన కల్పించుటకై అంగరంగ వైభవ రంగులతో కూరగాయల మార్కెట్ ను ప్రారంభించడం జరిగినది . ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులు వారి వారి ముచ్చటైన వేషాధారణలో సరసమైన ధరలకు కూరగాయలూ అమ్మడం జరిగినది. చివరిసారిగా కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ లిశ్రీమతి శ్రీ మంజుల శ్రీనివాస్ రెడ్డి గారులి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చిన్నారులతో నిర్వహించడం మా కృష్ణవేణి విద్యాసంస్థలకే సాధ్యం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పోషకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఇంతగా విజయవంతం చేసినటువంటి కృష్ణవేణి విద్యాసంస్థల పాఠశాల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయ బృందంను అభినందించారు.

# గెలిచిన సర్పంచులను అభినందించిన మాజీ ఎంపీటీసీ



**ఎడపల్లి, డిసెంబర్ 12 (జనంసాక్షి) :** ఎడపల్లి మండలంలో గెలుపొందిన సర్పంచులను శుక్రవారం ఎమ్మెస్సీ ఫారం మాజీ ఎంపీటీసీ ఉండి శ్రీసుధా నాగేందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉండి నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఎడపల్లి మండలంలోని దుబ్బాతండా సర్పంచ్ మంగ్య, బ్రాహ్మణపల్లి సర్పంచ్ హనుమంతు, ఎమ్మెస్సీ ఫారం సర్పంచ్ జయశ్రీ శ్రీనివాస్ గౌడ్ లు గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సర్పంచుల గెలుపు కోసం కృషిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు గ్రామ పెద్దల సమిష్టి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి బాటలో పయనించే విధంగా ప్రణాళికల రూపొందించాలని అందుకు గ్రామస్తులు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని ఉండి శ్రీ సుధా నాగేందర్ రెడ్డి కోరారు.

## 18న సెక్టార్-3 డిస్పెన్సరీలో వెల్‌బేబీ షో



యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 12 (జనంసాక్షి) : సింగరేణి దినోత్సవం సందర్భంగా ఈ నెల 18న ఉదయం 10గంటలకు సెక్టార్-3 డిస్పెన్సరీలో వెల్ బేబీ షోను నిర్వహిస్తున్నట్లు ఆర్జీ-2 ఏరియా ఏజీఎం (ప) పి. అరవిందరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో 1 సంవత్సరం నుండి 5 సంవత్సరముల సింగరేణి ఉద్యోగుల పిల్లలు మాత్రమే పాల్గొనాలని, పోటీల్లో పాల్గొనే తల్లిదండ్రులు పిల్లల జన్మతేది ధృవీకరణ పత్రము, ఇమ్యూనైజేషన్ వివరాలను తీసుకవచ్చి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. వెల్‌బేబీ షోలో గెలుపొందిన పిల్లలకు 23న జరిగే సింగరేణి డే ఉత్సవాల్లో జీఎం బి. వెంకటయ్య చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## చికిత్స పొందుతు వృద్ధురాలు మృతి



రామగుండం, జనం సాక్షి: రామగుండం రైల్వే స్టేషన్ సమీపంలో గత నెల 24న. రైలు పట్టాల పక్కన గాయాలతో పడి ఉన్న గుర్తు తెలియని వృద్ధురాలు. చికిత్స పొందుతు గురువారం మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం రైల్వే స్టేషన్ సమీపంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద రైలు పట్టాల పక్కన వృద్ధురాలు పడి ఉన్నట్లు సమాచారం రావటంతో.ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా ఒంటి పై గాయాలతో పడి ఉండటంతో. 108 వాహనం ద్వారా గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పి చికిత్స అందించగా. పక్షం రోజులపాటు చికిత్స పొందుతు మృతి చెందిందని. మృతురాలు వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని. స్పృహలో ఉన్నపుడు తన పేరు సూర్యుడు అని మాత్రమే తెలిపిందని.మృత దేహం. గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రి మార్చురిలో ఉందని. సంబంధికులు ఉంటే 9949304574.లేదా 8712658604 సెల్ నంబర్ల ద్వారా సంప్రదించాలని తెలిపారు.

## నాయకుల నిర్లక్ష్య వైఖరి సరికాదు

### ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్



ఆర్మూర్,డిసెంబర్ 12 (జనంసాక్షి):కనీస వసతులు,మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా ప్రజలకు సేవకులుగా ప్రజా ప్రతినిధులు పనిచేయాలని, వ్యక్తిగత,అవినీతి ఆరోపణలతో సమాజం సిగ్గుపడే విధంగా ఉండకూడదని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్,సిఏ ఈరావత్రి రాజశేఖర్ హితవు పలికారు.ఆర్మూర్ పట్టణంలోని వారి స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆర్మూర్ నియోజకవర్గంలో ఇద్దరి నాయకుల విభేదాలతో భవనాలు,క్రీడ మైదానాలు అన్ని హంగులతో విద్యార్థులకు రూ.200 కోట్లతో 20 ఎకరాల్లో మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులపై అలసత్వం వీడాలని, ఆర్మూర్ నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను వేరే ప్రాంతానికి తరలకుండా చూసే బాధ్యత వహించాలని చెప్పారు.టెక్నికల్ కోర్సులతో ఉపాధి పొందే ఐటిఐ నిర్మాణ పనుల్లో జాప్యం ఎందుకని ప్రశ్నించారు. విమర్శ, ప్రతి విమర్శలు కాదని నియోజకవర్గ అభివృద్ధిపై కాస్త చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు.నైతిక విలువలు, నిబద్ధతో కూడిన నాయకులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.యువత గంజాయికి బానిస అవుతున్న నివారణ చర్యలు చేపట్టడం లేదన్నారు.అవినీతి,అక్రమాలు, కబ్జాలపై ఇద్దరూ నాయకులు ఆరోపణలు చేసుకున్న విషయమై రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ను ఏర్పాటు నిజ నిజాలను ప్రజలకు తెలుపాలన్నారు. ఈ సమావేశంలో ఫౌండేషన్ నాయకులు కొండి రామచందర్, నూకల శేఖర్, దోమల శ్రీనివాస్, రాజేందర్ గౌడ్, టైలర్ వినోద్, శ్రావణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### ముస్తఫా నగర్ 8వ వార్డు మెంబర్గా నన్ను ఆశీర్వదించండి

## కొక్క దేవేందర్ యాదవ్

గంభీరావుపేట డిసెంబర్ 12( జనం సాక్షి ):గంభీరావుపేట మండల కేంద్రంలోని ముస్తఫా నగర్ గ్రామంలోని 8వ మెంబర్గా కొక్క దేవేందర్ యాదవ్ ఇంటింటి ప్రచారంలో భాగంగా బిజెపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని బిజెపి పార్టీ చేసినటువంటి గ్రామాల అభివృద్ధి చూసి ఆలోచించి ఓటు వేయాలని వాడలో ఏ సమస్య వచ్చినా ముందుండి తీరుస్తానని తప్పకుండా మీ ఆశీర్వాదం మాపై ఉండాలని నాకు ఒక్క అవకాశం 8 వార్డు అభివృద్ధి కొరకై యువత ఆలోచించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసినటువంటి అభివృద్ధిని చూసి"గ్యాస్ పొయ్యి" గుర్తు ఓటు వేసి గెలిపించాలని కోరారు

## అనుక్షణం భద్రతతో విధులు నిర్వహించాలి

### కార్పోరేట్ జీఎం సీహెచ్. వెంకటరమణ




యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 12 (జనంసాక్షి) : అనుక్షణం భద్రతతో విధులు నిర్వహించాలని కార్పొరేట్ (ఆర్అండ్‌డి) విభాగం జీఎం రక్షణ కమిటీ కన్వీనర్ సిహెచ్. వెంకటరమణ, ఆర్జీ-3 ఏరియా జీఎం నరేంద్ర సుధాకరరావులు అన్నారు. సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈనెల 8 నుండి 20 వరకు నిర్వహిస్తున్న 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం ఆర్జీ-3 ఏరియాలోని ఓసిపి-1 ఉపరితల గనిలో భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ సిహెచ్.వెంకటరమణ, సభ్యులు పర్యటించారు. వారికి ముందుగా ప్రాజెక్ట్ అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ మాట్లాడుతూ ఉద్యోగులు భద్రతపై ఏ మాత్రం అశ్రద్ధ వహించరాదని, అనుక్షణం అప్రమత్తతో ఉంటూ భద్రతతో విధులు నిర్వహిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. ఏ మాత్రం నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని అన్నారు. జీఎం నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ ఉద్యోగుల ందరికీ భద్రతపై అవగాహన కల్పించడం కోసం ప్రతి సంవత్సరం ఈ భద్రతా పక్షోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, సూపర్వైజర్లు ఉద్యోగులకు భద్రత పట్ల మరింత అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్ర మాలు తనిఖీ బృందాన్ని, ఉద్యోగులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వార్షిక భద్రతా పక్షోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ ట్రేడ్ టెస్టులలో విజేతలుగా నిలిచిన ఉద్యోగులకు బహుమతి ప్రదానం చేశారు. తదనంతరం గనిలోకి వెళ్లి పని స్థలాలలో చేపడుతున్న భద్రతా చర్యలను పరిశీలించారు. వాటికి సంబంధించిన వివిధ రికార్డులను తనిఖీ చేశారు. ఆనంతరం ఉద్యోగులు "మన రక్షణ...మన బాధ్యత" అనే లఘు నాటికను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్ర రెడ్డి, గద్దం తిరుపతి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫాంటింగ్, ప్రాజెక్ట్ ఇంజినీర్ ఉదయ్ భాస్కర్, మేనేజర్ రావుల పాపయ్య, సేఫ్టీ ఆఫీసర్ అజయ్ కుమార్, తనిఖీ బృందం సభ్యులు కె.వెంకటేశ్వర రెడ్డి, ఎస్.ప్రవీణ్ కుమార్, ఎస్.నర్సింగ రావు, ఏ.భాస్కర్ రావు, డాక్టర్ మహిపాల్, యం.సాంబయ్య, టి.సత్య కిరణ్, బి.వెంకట్రామ్, సేఫ్టీ కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిక్షాటన లేని నగరంగా రామగుండంను తీర్చిదిద్దాలి



గోదావరిఖని, జనంసాక్షి :బిక్షాటన లేని నగరం గా రామ గుండం ను తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ కోరారు . స్మైల్ ప్రాజెక్ట్ ( సపోర్ట్ ఫర్ మార్జినలైజ్డ్ ఇండివిడ్యువల్స్ ఫర్ లైవ్లిహుడ్ ఎంటర్ ప్రైజెస్ ) నిర్వాహక సంస్థ శ్రీ వినాయక విమెన్ ( అర్బన్ ) థ్రిఫ్ట్ క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటి రూపొందించిన పోస్టర్ ను శుక్రవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర సామాజిక న్యాయ %డ% సాధికారత మంత్రిత్వ శాఖ ద్వారా అమలవుతున్న ఈ ప్రాజెక్ట్ లో భాగంగా యాచక వృత్తిలో ఉన్న వారిని గుర్తించి పునరావాసం కల్పించడం జరుగుతుందని అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ మెప్మా ఆద్వర్యంలో గోదావరి ఖని తిలక్ నగర్ డౌన్ లో స్మైల్ ప్రాజెక్ట్ పునరావాస కేంద్రం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కేంద్రంలో ఉచిత వసతి , మూడు పూటలా ఉచిత భోజనం , ఆసక్తి ఉన్న వారికి వివిధ అంశాలలో శిక్షణ ఇప్పించడంతో పాటు ఉపాధి కూడా కల్పించడం జరుగుతున్నదని అన్నారు. వికలాంగులు , అనాధలు, నిరాదరణకు గురైన వారు యాచక వృత్తిలో ఉన్నట్లు గమనిస్తే నేరుగా పునరావాస కేంద్రం లో చేర్పించడం , వీలు కాని పక్షంలో కేంద్ర నిర్వాహకుల ఫోన్ నెంబర్లు : 7013584588 , 8639717597 కు సమాచారం అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు, మెప్మా టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ మౌనిక , కమ్యూనిటీ ఆర్గనైజర్ ఊర్మిళ , రామగుండం పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు , స్మైల్ పునరావాస కేంద్ర నిర్వాహకురాలు నూనె లతా మోహన్ , నిర్వాహకులు శరత్ మోహన్ , మమత తదితరులు పాల్గొన్నారు.

## అమృత్ మిత్రుల సేవలను వార్డు అధికారులు సద్వినియోగం చేసుకోవాలి



గోదావరిఖని, జనంసాక్షి:అమృత్ మిత్రల సేవలను వార్డు అధి కారులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శు క్రవారం వార్డు అధికారులు , మెప్మా ఆర్ పి లు , అమృత్ మిత్రల తో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వశక్తి మహిళలకు ఉపాధి కల్పించి ఆర్థికంగా చేయూతనందించాలనే ఉద్దేశ్యంతో అమృత్ మిత్ర లుగా పని చేయడానికి అమృత్ ప్రాజెక్ట్ లో అవకాశం కల్పించి ప్రత్యేకంగా నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ అంశం కింద రామగుండం నగర పాలక సంస్థ కు మంజూరైన రూ 1.08 కోట్లతో అమృత్ మిత్ర ల సహకారంతో వివిధ పనులు చేపట్టినట్లు వివరిం చారు. ఇందులో నాన్ టెక్నికల్ పనులతో పాటు టెక్నికల్ పనులు కూడా ఉన్నాయని అన్నారు . ఆయా సాంకేతిక అంశాలలో స్వశక్తి మహిళలకు నాక్ ద్వారా శిక్షణ కూడా ఇప్పించి వారి సేవలను ఉపయోగించుకునేందుకు నగర పాలక సంస్థ సిద్దంగా ఉందని అ న్నారు. నల్లా బిల్లుల వసూలు , మొక్కలు నాటి సంరక్షించడం , నీటి శుద్ధత పరీక్షించడం , ఉద్యానవనాలు , వాటర్ ట్యాంకుల ఆవరణ శుభ్రం చేయించడం , పట్టణ ప్రకృతి వనల నిర్వహణ, తోటమాలి , తదితర పనుల్లో అమృత్ మిత్రల సేవలను వార్డు అధికారులు ఉపయోగించుకోవాలని అన్నారు. పని చేసిన గంటల ఆధారంగా అమృత్ మిత్రలకు బిల్లు చెల్లించడం జరుగుతుందని అన్నారు. నల్లా పైపుల లీకేజీ మరమ్మత్తు పనుల్లో కూడా స్వశక్తి మహిళలకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అమృత్ మిత్ర ప్రాజెక్ట్ గురించి పవర్ పాయింట్ ప్రెజె%శీ%టేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఎస్. ఇ. గురువీర , ఇ ఇ. పి వి . రామన్ , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , డి ఇ షాభాజ్ , ఎ. ఇ. తేజస్విని , మెప్మా డి ఎం సి మౌనిక , సి ఓ లు ఊర్మిళ , శ్వేత , శమంత తదితరులు పాల్గొన్నారు.

# చిన్న మూల్కనూరులో పుట్ బాల్ గుర్తు అభ్యర్థి భారతవ్వ జోరు ప్రచారం



**చిగురుమామిడి డిసెంబర్ 12 (జనంసాక్షి):**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలో ఫుట్ బాల్ గుర్తు అభ్యర్థి సాంబారి భారతవ్వ కొమురయ్య ప్రచారం అన్ని వర్గాల ప్రజలతో శుక్రవారం జోరుగా సాగింది.ప్రచారం చివరి రోజు కావడంతో గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల అండదండలతో దాదాపు 1000మంది ప్రజలతో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఒక్కసారి సర్పంచ్ గా అవకాశం ఇస్తే తమకు ఉన్న రాజకీయ అనుభవంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని సాంబారి భారతవ్వ కొమురయ్యలు తెలిపారు. ఓటును ఎవరు వృధా చేసుకోకూడదని,గ్రామాభివృద్ధి చేసే ఫుట్ బాల్ గుర్తు అభ్యర్థి భారతవవ్వ కొమురయ్యకు ఓటు గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని ప్రజలు ముక్తకంఠంతో తెలిపారు. ర్యాలీ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి చిన్న మూల్కనూరు గ్రామ అభివృద్ధిలో సాంబారి భారతవ్వ కొమురయ్యల పాత్రను ప్రజలకు పలువురు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక సేవకులు ముప్పిడి జయప్రకాశ్ రెడ్డి, మాజీ సర్పంచ్ ముప్పిడి వెంకట నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు పెసరి జమున రాజేశం,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పట్టం కట్టండి ఏళ్ల బాల్ రెడ్డి



**ముస్తాబాద్ డిసెంబర్ 12 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ అభ్యర్థి ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిని చూసి పడటం కట్టాలని ముస్తాబాద్ పట్టణంలోని కేకే మహేందర్ రెడ్డి బలపరిచిన అభ్యర్థిని ముస్తాబాద్ పట్టణంలోని మరింత అభివృద్ధి జరగాలంటే బ్యాట్ గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ముస్తాబాద్ పట్టణ ప్రజలను కోరారు . గత ప్రభుత్వం అవినీతి అక్రమాలకు పాల్పడి ప్రజలను పట్టించుకోలేదు ముస్తాబాద్ పట్టణంలోని ప్రతి సమస్యను నా సమస్యగా భావించి అభివృద్ధి బాటలో నడిపిస్తాను. నూతన పింఛన్లు అందిస్తాం .రేషన్ కార్డులు సన్న బియ్యం. రైతులకు చివరి ఏకటి వరకు నీరు అందిస్తాం. నూతన వాల సంతను ఏర్పాటు చేస్తాం. ముస్తాబాదును మరింత అభివృద్ధి చేయడానికి మీ సాయి సహకారాలు అందించాలని ముస్తాబాద్ పట్టణ ప్రజలను కోరిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏళ్ల బాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనమేని చక్రధర్ రెడ్డి. మాజీ సర్పంచి ఓరగంట తిరుపతి, మాజీ ఎంపిటిసి గజ్జల రాజు గుండెల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు

## అన్ని వర్గాల ప్రజల అండతో కూన మల్లన్న జోరు ప్రచారం

## లేడి పర్సు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి



**చిగురుమామిడి డిసెంబర్12 (జనంసాక్షి):**అన్ని వర్గాల ప్రజల అండదండలతో ఇందుర్తి గ్రామంలో కూన మల్లన్న లేడీ పర్స్ గుర్తుతో ప్రచారంలో దూసుకుపో తున్నారు. ఇందుర్తి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీ ఇస్తున్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు,ప్రభుత్వ సంక్షేమ పథకాలను మంజూరు చేయిస్తామని చెప్పారు.లేడీ పర్సు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇందుర్తి గ్రామ ప్రజలను కూన మల్లన్న అభ్యర్థించారు.గ్రామంలోని ఏ వార్డుకు వెళ్లిన, ఏ గడపకు వెళ్లిన ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని చెప్పారు. ప్రజాసేవ చేసేందుకే సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ప్రజలు ఆదరించి లేడీ పర్స్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు అందే స్వామి,జిల్లా నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంతర్గం మండలం లోనీ గ్రామాల్లో ప్రజలు.. గ్రామ పెద్దలు, అభ్యర్థులతో డీసీపీ పెద్దపల్లి సమావేశం



**రామగుండం, జనంసాక్షి :**గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతర్గాం మండలంలో పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి గోదావరిఖని ఏసిపి ఏం రమేష్ తో కలిసి ముర్మూర్, ఎల్లంపల్లి, గోలివాడ గ్రామాలను సందర్శించి ప్రజలు, గ్రామ పెద్దలు, అభ్యర్థులతో డీసీపీ పెద్దపల్లి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజలు గ్రామ పెద్దలు, పోటీ అభ్యర్థులు ఎన్నికల సమయంలో పాటించాల్సిన చేయవలసిన పనులు, చేయకూడని పనుల గురించి వివరించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలని అన్నారు. గ్రామాల్లో ఏదైనా మర్షణ వాతావరణం ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలని సూచించారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంతంగా కొనసాగుతాయని అన్నారు.ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. నియమ నిబంధనలు పాటించకపోతే కేసులు సైతం నమోదు అవుతాయని తెలిపారు. ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసులు సూచనలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా చట్టం అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు గాని సమావేశాలకుగాని అనుమతి లేదని, ఇది గమనించి అందరూ సహకరించాలని గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా స్పష్టమైన సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ అంతర్గాం ఏస్సై వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి



**చొప్పదండి ,డిసెంబర్ 12 (జనం సాక్షి ):**చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయంలో ఈనెల 15న నిర్వహించే ఆలయ 11 వ వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ పొన్నం రాజేష్ పిలుపునిచ్చారు .ఆలయ ఆవరణలో 11వ వార్షికోత్సవ కరపత్రాలను ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా 14వ తేదీన ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ పోలోజు చరణాచార్యులు సమక్షం లో ఉదయం 05.30 నిలకు గణపతి పూజ, పుణ్యాహవాచనమ్, రక్షాబంధనమ్, అంకూరార్పణ, పంచగవ్య ప్రాశన, ధ్వజారోహణము,ప్రాత: కాలమున కేరళతంత్ర విధానములో అష్టద్రవ్యగణపతి హెూమం నిర్వహించబడునని,15 న ఉదయం అయ్యప్ప స్వామికి పంచామృత ఫల, రస, అష్టదశ ద్రవ్యాభిషేకం, తిరువాభరణ సేవ, పుష్పాభిషేకం, అర్చన, మహానైవేద్యం, తీర్థప్రసాద వితరణ, వైదిక ఆశీర్వచనము,రాత్రి 6.00 గం?లకు సాముహిక మహాపడి పూజ, పూజ అనంతరం అయ్యప్ప స్వాములు, భక్తులు అల్పాహారం స్వీకరించి హరిహర సుతుడి కృపకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహనాల తనిఖీ




పెద్ద కొడప్గల్ డిసెంబర్ 12 (జనంసాక్షి): పెద్ద కొడప్గల్ మండలంలోని అంజనీ గేటు జాతీయ ప్రధాన 161 రహదారిపై శుక్రవారం ఎస్సై అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మద్యం, డబ్బు, నిషేధిత పదార్థాలను రవాణా చేస్తే సీజ్ చేయటం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.



## అడ్రియాల లాంగ్ వాల్ గనిలో భద్రతా పక్షోత్సవాలు

**రామగిరి, జనంసాక్షి :**సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈనెల 8 నుండి 20 వరకు నిర్వహిస్తున్న భద్రతా పక్షోత్సవాల్లో భాగంగా శుక్రవారం అడ్రియాల లాంగ్వాల్ ప్రాజెక్టు నందు 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు నిర్వహించడం జరిగింది జీఎం ఎన్విరాన్మెంట్ , కమిటీ కన్వీనర్ బి.సైదులు నేతృత్వంలో తనిఖీ బృంద సభ్యులు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులందరు భౌగోళికంగా, సాంకేతికపరంగా విభిన్నమైన పరిస్థితులలో పని చేస్తున్నారని, అలాగే రక్షణతో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సరైన దిశలో వెళ్తున్నామని, అందుకు అధికారులు సూపర్వైజర్స్, ఉద్యోగులందరు అభినందనీయ ులని తెలిపారు. బి.సైదులు, జీఎం ఎన్విరాన్మెంట్ , కన్వీనర్ గారు మాట్లాడుతూ రక్షణ అనేది అన్నివేళలా పాటించాలని , ప్రమాదాలన్నీ చాలా వరకు మానవ తప్పిదాల వల్లే జరుగుతాయని కావున గని లో పని చేసేటప్పుడు రక్షణ పట్ల ఎటువంటి నిర్లక్ష్యం పనికిరాదని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులు ప్రదర్శించిన బాహుబలి లఘునాటిక చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం లో ఎస్వోటు జిఎం, ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ బండి సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు జూపాక రాంచందర్ , కోట రవీందర్ రెడ్డి, గంగాధర్, శర్వన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రఘురాం, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ కె.శంకర్, తనిఖీ బృందం సభ్యులు పాలడుగు శ్రీనివాస్, దేశాయ్, మేనేజర్ పెంచలయ్య, సేఫ్టీ ఆఫీసర్ కమలాకర్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

# సాతారం సర్పంచిగా పోతవేణి నారాయణ గౌడ్



**మల్లాపూర్ డిసెంబర్12 (జనం సాక్షి)** మండలంలోని సాతారం గ్రామంలో స్థానిక సంస్థలు ఎన్నికలలో జరిగిన ఫలితాల్లో పోతవేణి కిషన్ గౌడ్( నారాయణ) ప్రత్యర్థ అభ్యర్థి ఇండ్ల గంగాధర్ పై 264 మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# చివరిరోజు స్తంభంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం

○ ఫుట్‌బాల్ గుర్తుకు అవకాశం ఇవ్వండి

○ మహిళలు, యువత నుండి చంద్రగిరి గంగయ్య కు సాదర స్వాగతం ఫుట్ బాల్ గుర్తుకు మద్దతుగా నినాదాలు

**బోయిన్ పెల్లి, డిసెంబర్ 12 (జనంసాక్షి):** బోయినీపల్లి మండలం స్తంభంపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారం చివరి రోజు శుక్రవారం అత్యంత రసవత్తరంగా మారింది. సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సంద్రగిరి గంగయ్య తన ఎన్నికల గుర్తు అయిన ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ తుది ప్రచార పర్వంలో సందరగిరి గంగయ్య గ్రామంలోని ప్రధాన వీధుల గుండా, వాడవాడలా తిరుగుతూ, ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలుసుకున్నారు. తన ఫుట్ బాల్ గుర్తును ప్రజలకు వివరించి స్తంభంపెల్లి గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. ఈ ప్రచారంలో మహిళా ఓటర్లు గంగయ్య కు, యువత, పెద్దలు సాదర స్వాగతం పలకడం ఉత్సాహాన్ని నింపింది. ఈ ప్రచార ఘట్టంలో సంద్రగిరి గంగయ్య మాట్లాడుతూ స్తంభంపెల్లి గ్రామం ఇప్పటికీ అభివృద్ధిలో వెనుకబడి ఉందని, సరైన తాగునీటి సౌకర్యం, సీసీ రోడ్లు లేకపోవడం, పారిశుధ్య సమస్యలు గ్రామస్తులను తీవ్రంగా వేధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నింటినీ సమర్థవంతంగా పరిష్కరించడానికి, స్తంభంపెల్లి లో నిజమైన అభివృద్ధిని చూడాలంటే, ఈసారి ఎన్నికల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. తనకు సర్పంచ్‌గా అవకాశం ఇస్తే, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని, ముఖ్యంగా మహిళా సాధికారతకు కృషి చేస్తానని చంద్రగిరి గంగయ్య హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి జరగాలంటే, స్థానిక సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించగలిగే పటిష్టమైన నాయకత్వం అవసరం అని వారు తెల్పి చెప్పారు. ఎన్నికల



బ్యాలెట్ పేపర్‌లో తన ఫుట్ బాల్ గుర్తును చూసి తప్పక ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. ఈ తుది ప్రచార కార్యక్రమంలో వారి వెంట గ్రామ నాయకులు, యువకులు, మహిళలు, ఆయన మద్దతుదారులు ,పెద్ద సంఖ్యలో పాల్గొని ఫుట్ బాల్ గుర్తుకు మద్దతుగా నినాదాలు చేశారు.



## రాజకీయాల్లో భౌతిక దాడులు సరికాదు

○ మార్కెట్ కమిటీ చైర్మన్‌పై హత్యాయత్నం చేసిన వారికి కఠినంగా శిక్షించాలి

○ బాధితుడిని పరామర్శించిన బీజేపీ నాయకులు

**వేములవాడ, డిసెంబర్ 12(జనంసాక్షి):** గురువారం రాత్రి జరిగిన దుండగుల చేతిలో హత్యాయత్నానికి గురై తీవ్రగాయాలపాలైన వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజును బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ నాగాయిపల్లి గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన రాజకీయాల్లో భౌతిక దాడులు సరికాదని, అభిప్రాయాలు, సిద్ధాంతాలు వేరైనంతమాత్రానా భౌతిక దాడులకు చోటుండకూడదని, ఇవి ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే చర్యలు అని అన్నారు. ఈ సందర్భంగా రొండి రాజు త్వరలో కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని పేర్కొన్నారు.

## కాంపౌండ్ వాల్స్ కూల్చివేత పనులు త్వరగా పూర్తి చేయాలి

సుల్తానాబాద్ పట్టణంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**సుల్తానాబాద్, డిసెంబర్ 12 (జనంసాక్షి) :** అభివృద్ధి పనులకు ఆటంకంగా కాంపౌండ్ వాల్స్ కూల్చివేత పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. సుల్తానాబాద్ పట్టణంలోని పురపాలక కార్యాలయం, బాలికల ఎస్సీ హాస్టల్, ప్రభుత్వ వైద్యశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలించినకలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణంలో ఆర్ అండ్ బీ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి కాంపౌండ్ వాల్, ఎంపిడిఓ కార్యాలయ కూల్చివేత పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎస్సీ బాలికల హాస్టల్ వద్ద కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.అంబేద్కర్ విగ్రహం నుంచి గట్టపల్లి వరకు విద్యుత్ పోల్స్, ట్రాన్స్ ఫార్మర్ షిఫ్టింగ్ పనులు డిసెంబర్ 16 లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి వద్ద అవసరమైన డ్రైనేజీ నిర్మాణ పనుల ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్మాణం అవుతున్న పాఠశాలను పరిశీలించిన కలెక్టర్ పాత భవనాలను వెంటనే తొలగించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజురమేష్, ఆర్%డ%బీ డి.ఈ. రవికిరణ్ ,ఏఈ గుణశేఖర్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏ ఈ కిషోర్, మున్సిపల్ ఏఈ రాజ్ కుమార్, మున్సిపల్ మేనేజర్ ఆలీమొద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నీరు కుల్ల గ్రామాన్ని డిజిటల్ గ్రామంగా తీర్చిదిద్దుతా!

నీరుకుల్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థి కాంపల్లి సతీష్

**సుల్తానాబాద్,డిసెంబర్ 12(జనంసాక్షి) :** తనకున్నటువంటి ఐటీ పరిజ్ఞానంతో నీరుకుల్లా గ్రామాన్ని డిజిటల్ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ అభ్యర్థి కాంపల్లి సతీష్ తెలిపారు. మహనీయుల ఆశయాల కు అనుగుణంగా సేవాభావంతో ముందుకు వస్తున్న తనను ఆదరించి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. యువతను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని కాంపల్లి సతీష్ తెలిపారు.



# సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

○ కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి ○ నిరంతరం ప్రజల మధ్య ఉండే నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు

○ సర్పంచుల ఎన్నికల ప్రచారాలలో,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్,డిసెంబర్ 12(జనంసాక్షి) :** గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాలలో సర్పంచ్ లుగా గెలిపిస్తే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని తెలిపారు. శుక్రవారం సర్పంచ్ మూడో విడత ఎన్నికల్లో భాగంగా,మండలంలోని ఐతరాజు పల్లి, భూపతిపూర్, నరసయ్య పల్లి, బొంతకుంటపల్లి, కందునూరిపల్లి, నారాయణపూర్, చిన్న బొంకూర్, రేగడి మద్దికుంట, అల్లిపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో గ్రామాలు అస్తవ్యస్తంమయ్యాయని పూర్తిగా గ్రామాలను నిర్వీర్యం చేస్తూ ధనార్జన దేంగా గ్రామాలలో ఉన్న వనరులను దోచుకున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని రేషన్ కార్డులు, పెన్షన్లు ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ చీరలు, గింజ కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు, సన్న వడ్లకు బోనస్ అందించి రైతులను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేస్తున్నారని ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలతో పాటు సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణానికి నిధులు అందిస్తూ గ్రామాలను సస్యశ్యామలం చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సర్పంచులు గా గెలిచి మరింత అభివృద్ధికి దోహదపడతారని తెలిపారు. మరో మూడు సంవత్సరాల కాలం ఉందని అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరిస్తానని అన్నారు.అనంతరం కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థుల గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పడాల అజయ్ గౌడ్, పన్నాల రాములు, రాజిరెడ్డి, పన్నాల తిరుపతి, సాయిరి మహేందర్, సత్యనారాయణ రావు, శ్రీరంగారావు, అబ్బయ్య గౌడ్, పులి వెంకటేశం గౌడ్, అనూష, జూపల్లి రాజేశ్వరరావు, బల్మూరి వెంకటరమణరావు, కొండలరావు, జూపల్లి తిరుమలరావు, ఓజ్జామల్లన్న, కోదాటి సాయికిరణ్,లతోపాటు సర్పంచ్ ,వార్డు అభ్యర్థులతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కమాన్ పూర్ మండలంలో ఉప సర్పంచ్ లు వీరే..!

**మంథని, (జనంసాక్షి) :**పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం లో 9 గ్రామపంచాయతీలు ఉండగా 8 గ్రామ పంచాయతీల్లో ఉపసర్పంచ్ ఎన్నికలు సజావుగా ముగిసాయి. కమాన్‌పూర్ ఉప సర్పంచ్ గా ఎండీ, రఫీక్ సోహెల్, రొంపికుంట - ముత్యం శ్యాంసుందర్ గౌడ్, జూలపల్లి- గడ్డం రాజమహేం దర్, గుండారం- అంబీర్ రాజేందర్, పేంచికల్ పేట- చొప్పరి శేఖర్, పేరపల్లి- ఎరుకల పల్లవి, గొల్లపల్లి- అర్కుటి సౌందర్య సిద్దిపల్లె- కొత్తపల్లి సతీష్ లను ఆయా జిపిల్లోని మెజారిటీ వార్డు సభ్యులు ఉప సర్పంచ్ లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**క్యాంపుకు నాగారం వార్డ్ మెంబర్లు..?**
నాగారం గ్రామంలో ఉప సర్పంచ్ కు తీవ్ర పోటీ ఉండడం, వార్డ్ సభ్యులు క్యాంపుకు తరలి వెళ్లడంతో ఉప సర్పంచ్ ఎన్నిక వాయిదా పడినట్లు తెలిసింది.





## పూదోట జయ ప్రకాష్ కు అబ్దుల్ కలాం గ్లోబల్ ఐకాన్ అవార్డు

**బోధన్, డిసెంబర్ 12 (జనంసాక్షి) :**
బోధన్ పట్టణం సాయిప్రసన్న పాఠశాల కరస్పాండెంట్ కు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గ్లోబల్ ఐకాన్ అవార్డు దక్కింది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో అవార్డు అందుకున్నారు. ప్రపంచ హ్యూమన్ రైట్స్ డే లో భాగంగా నిర్వహించిన వేడుకలలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బెస్ట్ సోషల్ సర్వీస్ మరియు ఎడ్యుకేషన్ సర్వీస్ మేనేజ్మెంట్ లో బోధన్ పట్టణం సాయి ప్రసన్న పాఠశాల కరస్పాండెంట్ పూదోట జయప్రకాష్ కు అవార్డును అందించారు.



బ్యాట్ గుర్తుకు ఓటు వేసి సుధాకర్ రెడ్డి ని గెలిపించాలంటూ

## కొండాపూర్ లో జోరు ప్రచారం..

*అన్ని వర్గాల మద్దతుతో గెలుపు దిశగా సుధాకర్ రెడ్డి..*

**చిగురుమామిడి డిసెంబర్ 12 (జనంసాక్షి):**
కొండాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో నిలిచిన వడియాల సుధాకర్ రెడ్డి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గ్రామంలో శుక్రవారం ప్రచార నిర్వహించారు. రైతు బిడ్డ ప్రజా సమస్యలు తెలిసిన నాయకుడు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా రిజర్వేషన్ అనుకూలించడంతో గ్రామ సర్పంచ్ గా పోటీ చేసిన వడియాల సుధాకర్ రెడ్డి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ గ్రామంలో గడపగడపకు జోరుగా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో అండదండలతో కొండాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, అవకాశం ఇవ్వాలని సుధాకర్ రెడ్డి గ్రామ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంగర మల్లేశం,వడియాల రవీందర్ రెడ్డి,సబ్బని సంపత్, సంతోష్ రెడ్డి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ పాలకవర్గాలను సన్మానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**వేములవాడ, డిసెంబర్ 12(జనంసాక్షి):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా వేములవాడ నియోజకవర్గ పరిధిలో విజయం సాధించిన పలు గ్రామాల సర్పంచులు,పాలక వర్గం సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ నూతంగా గెలుపొందిన సర్పంచులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారిని విప్ సన్మానించారు.



# స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం

**○కంగుతిన్న ప్రధాన పార్టీలు .. వాటి ఆశల గల్లంతు.. ○తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంటు అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి..**

**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 12(జనంసాక్షి):**
తెలంగాణలో మొదటి విడత గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అనూహ్యంగా పుంజుకోవడం జరిగిందని తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంటు అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలలో గంగధర మండలం గట్టు బూతుకూరు గ్రామ సర్పంచ్ గా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, బలహీన వర్గాల అభ్యర్థి మల్కాపురం రాజేశ్వరి ప్రధాన పార్టీల అభ్యర్థులను ఓడించి రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించడం జరిగిందని జిల్లాలో తెలుగుదేశం పార్టీ పుంజు పొందుకుంటుందని వంచ శ్రీనివాసరెడ్డి తెలిపారు. రామడుగు 14వ వార్డు సభ్యులుగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పల్లవి సిరికొండ సాయి లకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం తరఫున ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రెండో విడత, మూడో విడత జగనున్న సర్పంచ్ ఎన్నికలలో కూడా తెలుగుదేశం పార్టీ విజయదుందుభి మోగిస్తుందని అన్నారు. త్వరలో జరిగే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలలో కూడా తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుని పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. సర్పంచ్ వార్డు మెంబర్, ఎన్నికలలో ఇది ఒక సంచలన విజయం. తెలుగుదేశం పార్టీ సర్పంచ్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను పరిష్కరిస్తుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ అపూర్వ విజయం తెలుగుదేశం పార్టీకి కొత్త ఉత్సాహం ఇస్తుందని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జి వంచ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి,గ్రామ సమస్యలకు పరిష్కారం చూపెట్టండి..

- గెలిచినా,ఓడినా ప్రజల మధ్యే ఉంటున్నా...
- సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తా..
- నాగారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వోడితెల ప్రణవ్..



**జమ్మికుంట, డిసెంబర్ 12 (జనంసాక్షి):**
పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని గెలిచినా,ఓడినా ప్రజల మధ్య ఉంటూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం రోజున జమ్మికుంట మండల పరిధిలోని నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ప్రదీప్-మమత తరుపున ఎన్నికల ప్రచారంలో పాల్గొనగా డప్పు చప్పులతో మంగళహారతులతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.అనంతరం నాగారం గ్రామం లోని అంజన్న స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ మెజారిటీతో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.ఏ ఎన్నిక ప్రచారం అయినా ఇక్కడి నుండే ప్రారంభిస్తున్నామని, హుజూరాబాద్ నియోజకవర్గానికి ఈశాన్యంగా ఉన్న ఈ ప్రాంతం,ఇక్కడి ఆంజనేయ స్వామి అత్యంత మహిమ కలిగిన స్వామి అని ఆ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికి మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల,గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లాలో మొదటి విడత సర్పంచ్ లుగా గెలుపొందిన అభ్యర్థులు

**నిజామాబాద్ బ్యూరో, జనంసాక్షి డిసెంబర్12:** పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గురువారం బోధన్ డివిజన్లో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గురువారం బోధన్ డివిజన్లో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అయితే ఓట్ల లెక్కింపు గురువారం అర్ధరాత్రి వరకు కొసాగింది. బోధన్ డివిజన్లోని 11 మండలాల్లో 155 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. 29 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. అలాగే ఉప సర్పంచ్ లను సైతం ఎన్నుకున్నారు. అయితే నాలుగు గ్రామాల్లో కోరం లేకపోవడంతో ఎన్నిక వాయిదా పడింది. గెలుపొందిన అభ్యర్థుల వివరాలు..

**బోధన్ మండలం..**

అమ్దాపూర్ - గంగాధర్
బర్దిపూర్ - అమూల్య
లంగాడాపూర్ - శోభారాణి
రాజీవ్ నగర్ తండా - లక్ష్మీబాయి
బండారుపల్లి - సాయిలు
భూలక్ష్మి క్యాంప్ - బాల్ రెడ్డి
బెల్లాల్ ఫారం - రాజు
భవానీ పేట - నాగేంద్రమ్మ
భిక్నేలి - అశోక్
ఎరాజ్ పల్లి- దాస్ గౌడ్
హంగర్గ (వి)- ఇస్మాయిల్ ఖాన్
కల్దుర్కి- నరేందర్రెడ్డి
ఖండ్ గావ్ - సునీత
కుప్పర్గ - సయ్యద్ అహ్మద్
మావండి కలాన్ - శకుంతల-ఏకగ్రీవం
మావంది ఖుర్దు - శ్రీనివాస్
మినార్ పల్లి - పద్మ
నాగన్పల్లి - వినోద్
ఊట్ పల్లి - ప్రశాంత్
పెగడా పల్లి - రచన
పెంటాకలాన్ - కళావతి ఏకగ్రీవం
పెంటా ఖుర్దు - వెంకటేష్
రాజీవ్ నగర్ తండా - లక్ష్మీబాయి
రాంపూర్ - సాయి కుమార్

రుద్రూర్ మండలం..

అక్బర్ నగర్ - సీతారామరాజు
అంబం (ఆర్ )- గంగాధర్
బొప్పాపూర్ - సుమలత
చిక్కడపల్లి - రమేష్
కొండాపూర్ - సాయిలు
రాయ్ కూర్ - గంగమ్మ
రాయ్ కూర్ క్యాంప్ - పద్మ
రాణం పల్లి - శంకర్
రుద్రూర్ - సునీత
సిద్ధాపూర్ - అనిత
సులేమాన్ నగర్ - ఆఫ్రీన్ బేగం

చందూర్ మండలం

చందూర్ - మాధవ రెడ్డి
ఘన్పూర్ - కృష్ణ
లక్ష్మాపూర్ - ఉమారాణి
కారే గావ్ తండా - లాల్ సింగ్
మేడిపల్లి తాండ - శ్రావణి

మోస్రాజి


మోస్రా - శ్రీకాంత్
చింతకుంట - నీలిమ
దుబ్బ తాండ - శివ
గోవుర్ - రవి
తిమ్మాపూర్ - పోశెట్టి
సాలూరా లావణ్య
ఫతేపూర్ - నూర్ అహ్మద్
హున్సా - శివ కుమార్
జాడి జమాల్పూర్ - జ్యోతి
ఖాజాపూర్ - నాగయ్య
కొప్పర్తి క్యాంప్ - సతీష్
కుమన్ పల్లి - మహేందర్ రెడ్డి
మందర్న - సావిత్రి
సాలంపాడ్ క్యాంపు - అంజమ్మ
సాలంపాడ్ - నర్మద
సాలూరా - లావణ్య
సాలూరా క్యాంపు- విజయ భాస్కర్ రెడ్డి- ఏకగ్రీవం
తగ్గెల్లి - అరుణ

ఎడపల్లి మండలం

జమ్లం - శ్రీనివాస్
పోచారం - జ్యోతి
ధర్మారం - కిషన్
మంగళ్పాడ్ - వీణ
ఎమ్మెస్సీ ఫారం - జయశ్రీ
ఠానాకలాన్ - అలేఖ్య
దుబ్బ తండా - మంగ్యా
బ్రాహ్మణ పల్లి - హన్మంతు
జైతాపూర్ - రాజు గౌడ్
ఏఆర్పీ క్యాంప్ - వినోద్
ఎడపల్లి - రాంచందర్
కుర్నాపల్లి - సాయిలు
వడ్డేపల్లి - సత్యం
జానంకపేట్ - అనురాధ
అంబం - స్రవంతి
బాపూనగర్ % అనురాధ
నెహ్రూనగర్ - ముస్కాన్

నవీపేట్..

ఫతేనగర్ - ఆసీఫా ఖాతూం
అనంతగిరి - సుమలత
మద్దేపల్లి - మనోజ్కుమార్
రాంపూర్ - కమలాకర్
మహంతం - రాజు
స్టేషన్ ఏరియా - శారద
ఆశాజ్యోతి కాలనీ - సంతోష్
అభంగపట్నం - వసంత
అబ్బాపూర్(ఎం) - శ్రీనివాస్
అబ్బాపూర్(బీ) - ప్రేంసింగ్
మట్టయ్యఫారం - తండా తారాబాయి
శివతండా - శ్రీలత
నందిగామ - పోశెట్టి
జన్నేపల్లి - గంగాధర్
హన్మాన్ ఫారం - వంశీమోహన్
పోతంగల్ - శారద
సిరన్పల్లి - సౌమ్య ఏకగ్రీవం
నాడాపూర్ - లక్ష్మి ఏకగ్రీవం
కోస్లీ - బాపుసింగ్
మిట్టాపూర్ - అబ్బులు




యంచ - సాయిలు
నాగేపూర్ - లక్ష్మీనారాయణ గౌడ్
గాంధీనగర్ - వెంకటేశ్వర్లు
కమలాపూర్ - లక్ష్మి
నిజాంపూర్ - నరేష్
బినోలా - రేవతి
మోకన్పల్లి - విరీష
నాళేశ్వర్ - లావణ్య
తుంగిని - కాంతారావు
లింగాపూర్ - శ్యామల
ధర్మారం - శిరీష
నవీపేట - రేఖ

వర్ని మండలం

శంకోరా - హరిసింగ్ ఏకగ్రీవం
రాజీపేట - కవిత ఏకగ్రీవం
జలాల్పూర్ - మమత
ఆఫందిఫారం - వినోద్ ఏకగ్రీవం
చింతల్పేట్ - గంగారాం ఏకగ్రీవం
సిద్దాపూర్ - బాల్సింగ్ ఏకగ్రీవం
కూనీపూర్ -లక్ష్మణ్
నెహ్రూనగర్ - పద్మజ
సత్యనారాయణ పురం - కనకదుర్గ
జాకోరా - పెద్ద సాయిలు
పైడిమల్ - అనూష
రూప్లానాయక్ తండా - శరీనా ఏకగ్రీవం
మల్లారం - లక్ష్మణ్ ఏకగ్రీవం
శ్రీనగర్ - పూర్ణిమ
పాత వర్ని - ఆనంద్
చెలకతండా శ్రీనివాస్ రావ్ - ఏకగ్రీవం
పొట్టిగుట్ట తండా - వసంత్
తగిలేపల్లి - గంగవ్వ
హమ్నాపూర్ - అప్పిరెడ్డి
వకీల్ఫారం - శ్రీనివాస్ ఏకగ్రీవం
సైదాపూర్ - శ్రీరాం ఏకగ్రీవం
అంతాపూర్ - తండా పద్మ

రెంజల్ మండలం

అంబేడ్కర్ నగర్ - మాధవ్
కల్యాపూర్ - భానుచందర్
బోర్గాం - జ్యోతి
దండిగుట్ట - ధనుంజయ ఏకగ్రీవం
నీలా - యోగేష్
దూపల్లి - నర్సవ్వ
కూనేపల్లి - మల్లేష్
బాగేపల్లి - సవిత
మౌలాలి తండా - అశోక్
వీరన్నగుట్ట - మాధవి
వీరన్నగుట్ట తండా - సునీత
నీలా పేపర్మిల్ - మోహినుద్దీన్
రెంజల్ - లలిత
సాటాపూర్ - సుహాసిని
కందకుర్తి - గయాసుద్దీన్
కిషన్ తండా - విజయ్

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ వార్డ్ మెంబర్

మంథని, (జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్ సమక్షంలో బీఆర్ఎస్ కు చెందిన కమాన్ పూర్ గ్రామపంచాయతీ 12వ వార్డు మెంబర్ గోడిసెల లింగస్వామి శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల సిబ్బందికి శిక్షణ

పెద్ద కొడప్గల్ డిసెంబర్ 12 (జనంసాక్షి):
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం మూడో విడత ఎన్నికల సందర్భంగా ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షకుడు ఎన్నికల రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్, ఎంఈఓ ప్రవీణ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాచప్ప, తదితరులు పాల్గొన్నారు.



## కమాన్ పూర్ సర్పంచ్ కాంగ్రెస్ కైవసం

### ✧ 364 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి రంగు సత్యనారాయణ గౌడ్ విజయం

**మంథని, (జనంసాక్షి) :**
అర్ధరాత్రి ఒంటిగంట వరకు ఉత్కంఠ భరితంగా సాగిన నువ్వా నేనా అని సాగిన ఓట్ల లెక్కింపులో పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ సర్పంచ్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రంగు సత్యనారాయణ గౌడ్ సమీప ప్రత్యర్థి మచ్చగిరి రాము పై 364 ఓట్ల తేడాతో గెలుపొందారు. రంగు సత్యనారాయణ గౌడ్ కు 1840 ఓట్లు రాగా మచ్చగిరి రాముకు 1476 ఓట్లు వచ్చాయి. అలాగే అనవేన లక్ష్మీరాజంకు 951 ఓట్లు, బోనాల వెంకటస్వామికి 247 ఓట్లు, పోతుల కుమార్ కు 147 ఓట్లు, గడ్డం మురళీధర్ రావు 38 ఓట్లు, కుక్క చంద్రమౌళి కి 15 ఓట్లు, గులగం జ్యోతి కి 39 ఓట్లు, నల్లవెల్లి శంకర్ కు 74 ఓట్లు, పొన్నం నవీన్ కుమార్ కు 39 ఓట్లు, పొన్నం సంపత్ కుమార్ కు 33 ఓట్లు, రణవీణ లక్ష్మణ్ కు 44 ఓట్లు వచ్చాయి. దీంతో రంగు సత్యనారాయణ గౌడ్ 364 ఓట్ల ఆదిక్యంతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. దీంతో కమాన్ పూర్ గ్రామ, మండల కాంగ్రెస్ నాయకులు



సర్పంచ్ గా గెలుపొందిన రంగు సత్యనారాయణ గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ..పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న ఊట్కూరి తిరుమల శ్రీనివాస్ గౌడ్

❑తొగర్రాయి గ్రామాన్ని సుందరంగా తీర్చి దిద్దుతా..! ❑ఒక్క అవకాశం ఇవ్వండి..!

❑ ఇంటింటా ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థి ఊట్కూరి తిరుమల శ్రీనివాస్ గౌడ్ ప్రచారానికి భారీ స్పందన

**సుల్తానాబాద్,డిసెంబర్ 12(జనంసాక్షి) :** తోగరాయి గ్రామాన్ని అన్ని రంగాల్లో సుందరంగా తీర్చిదిద్దుతానని, గ్రామంలో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, వీధి దీపాలు, నిరంతర మంచినీటి సౌకర్యం,గ్రామానికి అవసరమైన కనీస సౌకర్యాలు ఏర్పాటు చేస్తానని సర్పంచ్ అభ్యర్థి ఊట్కూరి తిరుమల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా తొగర్రాయి లో ఇంటింటికి తిరిగి బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో కనీస సౌకర్యాలు కల్పించడమే కాకుండా, యువత మహిళల కోసం ప్రత్యేక ప్రణాళికలతో డిజిటల్ గ్రామంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా, నిబద్ధతతో ముందుకు వెళుతూ, అభివృద్ధిలో వెనుకంజ వేసేది లేదన్నారు. గ్రామ సుందరీకరణలో భాగంగా అన్ని వర్గాల ఆలోచన విధానంతో సేవాభావమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ప్రచారంలో భారీ ఎత్తున అన్ని వర్గాల మహిళలు పాల్గొన్నారు. నిర్వహించిన ప్రచారానికి వారు స్పందన లభించింది. ఈ సందర్భంగా పలు సమస్యలపై సర్పంచ్ అభ్యర్థిని కోరగా గెలిచిన వెంటనే అన్ని సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో మహిళలు గ్రామ పెద్దలు యువకులు అధిక





సంఖ్యలో పాల్గొనగా, ప్రచారానికి భారీ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో కర్క దామోదర్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### జడ్జి దుర్గం గణేశ్

**సుల్తానాబాద్,డిసెంబర్ 12(జనంసాక్షి) :** ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. శుక్రవారం విశ్వజనీన ఆరోగ్య పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జడ్జి గణేష్ పేషంట్లకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి పేషంట్లను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం కల్పిస్తున్న ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం అయోష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలను గురించి పేషంట్లకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య పరీక్షలు చేస్తారని, గర్భిణి స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా చూడాలని సూచించారు. పుట్టిన బిడ్డకు ఎప్పటికప్పుడు వాక్సినేషన్ చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, ఎజిపి దూడం ఆంజనేయులు, లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు, న్యాయవాది సామల రాజేంద్ర ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## బొంతకుంటపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

### సర్పంచ్ అభ్యర్థి లింగంపల్లి కొమురయ్య ప్రచారం

### ఫుట్బాల్ గుర్తుకు ఓటు గెలిపించాలని వినతి

**సుల్తానాబాద్,డిసెంబర్ 12(జనంసాక్షి) :** తనను ఆశీర్వదించి సర్పంచిగా గెలిపిస్తే బొంతకుంటపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ అభ్యర్థి లింగంపల్లి కొమురయ్య స్పష్టం చేశారు. శుక్రవారం బొంతకుంటపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బొంతకుంట పల్లి గ్రామంలో సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీలు వీధి దీపాలు ఏర్పాటు చేయడమే కాకుండా ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధికి బాటలు వేస్తానని స్పష్టం చేశారు. గత కొంతకాలంగా అపరిస్కృష్తంగా ఉన్నటువంటి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని, గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని సమస్యలను పరిష్కారం చేస్తానని లింగంపల్లి కొమురయ్య హామీ ఇచ్చారు. గ్రామంలోని అన్ని వర్గాల పెద్దల సూచనలతో గ్రామాన్ని మండలంలోనే బొంతకుంటపల్లి గ్రామాన్నిఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్ని వర్గాల గ్రామ ప్రజలు ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, బొంతకుంటపల్లి గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని ఈ సందర్భంగా లింగంపల్లి కొమురయ్య తెలిపారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా!

○ కాట్నపల్లి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతా! ○ సర్పంచ్ అభ్యర్థి ఓగుల పూజ రాజేందర్

**సుల్తానాబాద్,డిసెంబర్ 12(జనంసాక్షి) :** తనను కాట్నపల్లి గ్రామ సర్పంచ్ గా ఆశీర్వదించి గెలిపిస్తే, కాట్నపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి సుందరంగా తీర్చిదిద్దుతానని కాట్నపల్లి సర్పంచ్ అభ్యర్థి ఓగులపూజ రాజేందర్ ఓటర్లను ఓటు అభ్యర్థించారు. శుక్రవారం కాట్నపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి ఓటును అభ్యర్థించి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కట్నపల్లి గ్రామంలో గత కొంతకాలంగా కాట్నపల్లి గ్రామంలో అపరిస్కృతంగా ఉన్నటువంటి సమస్యలను పరిష్కారం చేస్తానన్నారు. గ్రామంలో నిరంతర మంచినీటి సరఫరా తోపాటు, సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, నిర్మాణం చేసి కాట్నపల్లి ని మండలంలోని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల మద్దతుతో సర్పంచ్ గా పోటీ చేస్తున్న తనను ఆదరించి, కత్తెర గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. కాట్నపల్లి గ్రామాన్ని డిజిటల్ గ్రామంగా తీర్చి దిద్దుతానని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామంలో మౌలిక కనీస వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. యువతకు గ్రంథాలయాలతో పాటు మహిళ అభ్యుదయానికి, పాటుపడతానని స్పష్టం చేశారు. కాట్నపల్లి గ్రామంలో మట్టి రోడ్డు అనేది లేకుండా అన్ని సిసి రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఓగుల పూజ రాజేందర్ చేస్తున్న ప్రచారానికి కాట్నపల్లి గ్రామంలో భారీ స్పందన లభించింది. మహిళలు యువకులు వ్యాపారులు అన్ని వర్గాల ప్రజల భారీ మద్దతు లభిస్తోంది. ఈ కార్యక్రమంలో అన్నమనేని ఆనందరావుతోపాటు కాట్నపల్లి గ్రామానికి చెందిన మహిళలు అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

